యాడికిలో వైఎస్ఆర్సిపి నూతన సంవత్సర శుభాకాంక్షల సందడి

యాడికి, జనవరి 1(అనంత ప్రభ)

నూతన ఆంగ్ల సంవత్సరాన్ని పురస్కరించుకుని యాడికి మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు నివాసంలో నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాలా రమేష్ బాబు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, ఆరోగ్యం, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

మాల మహానాడు ఆధ్వర్యంలో నూతన క్యాలెండరు ఆవిష్కరణ

అనంతపురం, జనవరి 1 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పరిషత్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అనంతపురం ఉమ్మడి జిల్లా మాల మహానాడు అధ్యక్షులు సుగామంచి శ్రీనివాసుల అధ్యర్యంలో 2026 నూతన క్యాలెండరు ఆవిష్కరణ జరిగింది.

అదేవిదంగా 1818 జనవరి 1 భీమా కోరేగావ్ శౌర్యా విజయ్ దివాస్ వేడుకలు నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, కోసం ఐదు వందాల మంది మహారులు ఇరువై ఏనిమిది వేలు మంది పీశ్వ సైన్యం ని ఓడించడం జరిగింది. ఇందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం అంబేద్కర్ గారు విజయ్ దివాస్ నిర్వహించడం మరియు భారత సైన్యం లో మహర్ రిజ్మెంట్ ఏరాపాటు చేయడం మహారులు పౌరుషనికి ప్రతీక అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చీయేడు రాము, జిల్లా మహిళా అధ్యక్షురాలు సాకే శ్రీదేవి , జిల్లా క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు పొట్టి పాటి రమేష్ కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు ఇండ్ల రమేష్ బాబు, అనంతపురం నగర అధ్యక్షులు మాల సత్య ,రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షులు కర్నాటి విజయ్ కుమార్,జిల్లా కార్యదర్శిమాల మల్లి కార్జున,కుందుర్పి మండలం అధ్యక్షులు నరసింహులు, అనంతపురం నగరఉపాధ్యక్షులు సురేంద్ర, నగర ప్రధాన కార్యదర్శి వల్లూరి బాబు, నగర కార్యదర్శి అనిల్ కుమార్, నగర కోశాధికారి సలవధి జయరాం, మేడపురం నరసింహులు, ఉరుములు తిరుపాల్ పాలుగోన్నారు.

మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంత ప్రభ విలేకరి కృష్ణ

మడకశిర, జనవరి 1 (అనంత ప్రభ)

మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి, ఐదు మండలాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు, ఉదయం 10:00 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మడకశిర రూపురేఖలు మార్చిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు టిటిడి బోర్డు మెంబర్ జిల్లా అధ్యక్షులకు శాలువాలుతో పూలమాలలతో ఘనంగా సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన, అనంత ప్రభ విలేకరి కృష్ణ ఎం ఎస్ టి వి సుజాత దంపతులు పాల్గొన్నారు

మడకశిర, మున్సిపాలిటీ,కమిషనర్ కు పునర్విభజన వినతి పత్రం అందజేసిత

మడకశిర, జనవరి 1 (అనంత ప్రభ)

మడకశిర, పట్టణంలోని, చౌట్టిపల్లి, బీసీ కాలనీ,నాలుగో వార్డు ఎనిమిదవ వార్డు మూడవ వార్డు ఉండడంవల్ల 2008లో ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది ఇంతవరకు కాలనీ అభివృద్ధి చేపట్టలేదు కారణం ఈ కాలనీ ముగ్గురు కౌన్సిలర్ల పరిధిలో ఉండడంవల్ల మా సమస్యలను, కౌన్సిలర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఈ కాలనీ నా పరిధిలో లేదని ఒకరిపై ఒకరు చెపుతున్నారు అందువల్ల చౌటపల్లి బీసీ కాలనీ ఎస్సీ కాలనీ యాదవ కాలనీ కలిపి ఒకే వార్డుగా ఏర్పాటు చేయాలని కోరుతున్నాము, మడకశిర, భారతీయ జనతా పార్టీ తరపున,ధనుంజయ్ , కె ఆర్ బేట్ట రామలింగప్ప, మడకశిర మున్సిపాలిటీ కమిషనర్ గారికి వరియు నియోజకవర్ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అన్న గారికి ఇవ్వడం జరిగింది. మరియు సత్య సాయి జిల్లా అధ్యక్షు నియమితులైన ఎమ్మెస్ రాజన్న గారిని శాలువా మరియు పూలహారంతో మడకశిర పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శుల శ్రీ ధనుంజయ్ , కె ఆర్ బేట్ట రామలింగప్ప సన్మానించినారు.

సంక్రాంతి వేడుకల నిర్వహణకు కూటమి నాయకుల సమావేశం

యాడికి, జనవరి 1(అనంత ప్రభ)

తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అలాగే రానున్న సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించేందుకు యాడికి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాల ఏర్పాట్లు, కార్యక్రమాల రూపకల్పన, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై కూటమి నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా చర్చించారు. పండుగలను సామాజిక ఐక్యతతో జరుపుకోవాలని, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా నిర్వహించాలని నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, పరిమి చరణ్, విశ్వనాథ్, తిరంపురం నీలకంఠ, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్, బీజేపీ మండల కన్వీనర్ వద్ది రాజశేఖర్, వెలిగండ్ల ఆదినారాయణ, రహంతుల్లా, రూపునేని రాజశేఖర్, సెల్ పాయింట్ చాంద్ బాషా, ఫైబర్ చందు, మధురాజు, రామకృష్ణ, చిట్టిబాబు, దాసరి చంద్ర తదితరులు పాల్గొన్నారు

మాజీ ఎమ్మెల్యే, ఎంపీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రుద్రమ నాయుడు

యాడికి, జనవరి 1(అనంత ప్రభ)

యాడికి టీడీపీ మాజీ మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా తాడపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిని, అలాగే అనంతపురం ఎంపీ అంబిక లక్ష్మీనారాయణను వారి స్వగృహాల్లో మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రుద్రమ నాయుడు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి దిశగా వారు చేసిన సేవలను కొనియాడారు. నూతన సంవత్సరంలో ఆయా నాయకులకు ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండలానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

బాలికల పాఠశాలకు 12.27 కోట్లు రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతాభివందనాలు

గుమ్మఘట్ట , జనవరి 1 (అనంత ప్రభ)

2024 జూన్ 4 న రెండవసారి శాసనసభ్యులుగా ఎన్నికైన పట్టినుంచి గత 575 రోజులుగా రాయదుర్గం నియోజకవర్గం ఏదైనా మంచి పని జరిగింది అంటే అది ఒక్క గోనభావి బాలికల ఆశ్రమ పాఠశాలకు కావలసిన 24 కోట్ల రూపాయలలో సగం మొత్తం శాంక్షన్ కావటమే.

ఈ విషయమై శాసనసభ్యులు మాట్లాడుతూ తను గతంలో చేసిన 50 వారాల సెల్ఫీ చాలెంజ్ లో భాగంగా మొట్టమొదట గోనభావి బాలికల ఆశ్రమం గురించి మాట్లాడానని అందులో భాగంగా ఈ 12 కోట్ల 27 లక్షలు విడుదల కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు, అధికారంలోకి రావడానికి తాను మళ్ళీ శాసనసభ్యులుగా ఎన్నుకోబడడానికి కాలవ శ్రీనివాసులు గారు చేసిన 50 వారాల సెల్ఫీ చాలెంజ్ ని వారికి గుర్తు చేస్తూ గతంలో నేను ఎన్నో వీడియోలు రిలీజ్ చేయడం జరిగినది అందులో ముఖ్యంగా రాయదుర్గం పట్టణంలో వంద పడకల సర్వజనాసుపత్రి కి సంబంధించి నూతన భవన నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా ఆగిపోవడం వల్ల వేలాదిమంది ప్రభుత్వాసుపత్రికి వెళ్లే పేషంట్లు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది కాబట్టి ఆ హాస్పిటల్ కి రావాల్సిన మిగతా నిధుల్ని కూడా వెంటనే తీసుకువచ్చి హాస్పిటల్ భవనాన్ని పూర్తిచేసి 100 పడకులను వాడుకొనే విధంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేస్తున్నాను,

అలాగే మల్లాపురం లేఔట్ లోని టిడ్కో ఇల్లు మరియు బైరువాతిప్ప ప్రాజెక్టుకు రావలసిన జలాలకు కావలసిన నిధులు, గుంతకల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు నిర్మాణం చేపట్టడానికి కావాల్సిన నిధులను 36సి ప్యాకేజీ కింద మాల్యం బ్రాంచ్ కెనాల్ను పూర్తి చేయడానికి కావలసిన నిధులను, రాయదుర్గం పట్టణంలో కనేకల్ రోడ్ లో ఉన్న రైల్వే బ్రిడ్జి, అనంతపురం రోడ్ లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా సాధ్యమైనంత నిధులను తీసుకువచ్చి వెన్ను వెంటనే పూర్తి చేయాలని వీటితోపాటు 50 వారాల సెల్ఫీ చాలెంజ్ లో భాగంగా ఎమ్మెల్యే గారు ఏమైతే అధికారంలోకొస్తే కొన్ని కోట్ల నిధులు తీసుకువచ్చి రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా పూర్తి చేసి చూపిస్తాను అన్న ప్రతి ఒక్క సెల్ఫీ చాలెంజిన్ మిగిలిన మూడున్నర సంవత్సరాల కాలంలోనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని చెప్పి రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గౌని ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు.

పరిటాల సునీత మరిదికి (చెల్లెలు భర్త) కన్నీటి వీడ్కోలు

ఆత్మకూరు, జనవరి 1 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం, పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చెల్లెలు లక్ష్మీ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కువారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో.. రామాంజనేయులు 24వ తేదీ హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని కెంపాపుర లోని రాయల్ ఎన్ క్లేవ్ లే అవుట్ లో ఉన్న ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ నివాళులర్పించారు. రామాంజనేయులుతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు పరిటాల, ధర్మవరపు, గుంటూరు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు నివాళులర్పించారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు హెబ్బాల్ సమీపంలోని ఎస్టీమ్ మాల్ ప్రక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు

ఎమ్మెల్యేకి వెల్లువెత్తిన ప్రజాభిమానం - రాయదుర్గం లో ఘనంగా నూతన సంవత్సర వేడుక

రాయదుర్గం, జనవరి 1 (అనంత ప్రభ)

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. గురువారం ఉదయం నుండే ఎమ్మెల్యే నివాసం జనసందడిగా మారింది. స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహం వద్దకు వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి ఆనందం పంచుకొనారు. పూలమాలలు, శాలువాల బదులు పిల్లలకు ఉపయోగపడేలా పెన్నులు, పెన్సిల్లు, నోటు పుస్తకాలు అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. తనను కలవటానికి వచ్చిన వారితో కలిసి ఎమ్మెల్యే ఫోటోలు దిగుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై ఇంతటి అభిమానాన్ని చూపిస్తున్న కార్యకర్తలకు, ప్రజలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియచేశారు. ఈ నూతన సంవత్సరం అందరి ఇళ్లల్లో సుఖశాంతులు, అభివృద్ధి తీసుకురావాలని కోరుకుంటున్నట్లు ఆశాభావం వ్యక్తపరిచారు. ప్రజలకు అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తాననీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు వన్నా రెడ్డి, మోహన్ రెడ్డి , కాలవ సన్నన్న, కురుబ హనుమంత, పసుపులేటి నాగరాజు, టశీకశాల హనుమంతు , గాజుల వెంకటేశులు, పోరాళ్ల పురుషోత్తం, కడ్డిపూడి మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ముంటిమడుగు కేశవరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సింగనమల మండలం సింగల్ అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనారా

శింగనమల, జనవరి 1 (అనంత ప్రభ)

ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంక్ అనంతపురం నూతన సంవత్సర వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి అనంతపురం జిల్లా ఏ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటి మడుగు కేశవరెడ్డి అనంతరం సింగల్ విండో మండల అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనారాయణ నూతన శుభాకాంక్షలు తెలిపారు

ఈ సందర్భంగా సింగల్ విండో మండల అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు లిఈ కార్యక్రమంలో జజూరు సురేఖ రాణి ఉమ్మడి జిల్లా బ్యాంకు

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ బడదాస్ కుల్లాయప్ప రహంతుల్లా బోయ నాగమణి పోలయ్య చెన్నయ్య ప్రసాద్ నాయక్ సిబ్బంది అధికారులు

అందరూ పాల్గొన్నారులి

రాష్ట్ర ఆర్థిక మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

కూడేరు ,జనవరి 1 (అనంత ప్రభ)

ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి, కూడేరు మండల తెదేపా నాయకులు జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారులు పార్టీ అభిమానులు కార్యకర్తలు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన స్వగృహంలోనే కౌకుంట్లలోని నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకొని భారీ కేకును కట్ చేసి శాలువాలు కప్పి గజమాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం వేడుకలకు కూడేరు మండల తెదేపా నాయకులు మరియు మండలంలోని పలు గ్రావాల స్థానిక తెదేపా నాయకులు కదిలి వెళ్లి మంత్రి పయ్యావుల కేశవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక మంత్రి వగాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మరియు ఉరవకొండ నియోజకవర్గ ప్రజలందరికీ దేవుని ఆశీస్సులతో నూతన సంవత్సరంలో ఆయురారోగ్యాన ప్రసాదించి పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెదేపా పార్టీ అభిమానులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘం నాయకులు, జిల్లా స్థాయి అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొని మంత్రి పయ్యావుల కేశవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

మాజీ ఎమ్మెల్యేకు విశ్వేశ్వర రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ట్రేడ్ యూనియన్

కూడేరు, జనవరి 1 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని కొరక్రోడు గ్రామానికి చెందిన ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వడ్డే గంగాధర్ బుధవారం రోజు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్ రెడ్డి అనంతలోని తన స్వగృహంలో ఉరవకొండ వైసిపి సమన్వయకర్త వై.విశ్వేశ్వర రెడ్డి,కి శాలువా కప్పి గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ ఎం నారాయణరెడ్డి, వైసిపి ఉరవకొండ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు వడ్డే గంగాధర్, వైసిపి ప్రచార కమిటీ అధ్యక్షులు శ్రీనివాసులు,జయపురం సంజీవ రాయుడు, కొరక్రోడు స్థానిక వైసీపీ నాయకులు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

రాష్ట్ర ఆర్థిక మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన రెవెన్యూ అధికారులు

కూడేరు, జనవరి 1 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలో ఇంచార్జ్ తహశీల్దారు మహబూబాబాద్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో కలిసి కౌకుంట్లలోని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ తన స్వగృహంలో బుధవారం రోజు జరిగిన నూతన సంవత్సర వేడుకలకు హాజరయ్యారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని కూడేరు మండల రెవెన్యూ అధికారులు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు కప్పి పూల హారాలను సమర్పించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాసిల్దార్ మహబూబ్బాషా, డిప్యూటీ తాసిల్దార్ ఉదయభాస్కర్, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ శాంతి కుమారి, జూనియర్ అసిస్టెంట్, మరియు కూడేరు గ్రామ రెవెన్యూ అధికారి రమేష్ స్వామి, గోటుకూరు గ్రామ రెవెన్యూ అధికారి కుల్లాయి స్వామి, ఇప్పేరు విఆర్ఓ ఇమ్రాన్, గ్రామ రెవెన్యూ అధికారి లింగారెడ్డి, ఉదిరిపికొండ వీఆర్వో లక్ష్మన్న, కడదరగుంట వీఆర్వో ఎర్రమ్మ వారి సిబ్బంది వీఆర్ఏలు తదితరులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.